# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
సోమవారం
28.07.2025

సంపుటి : 15 సంచిక: 316
పేజీలు: 6 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## హోరాహోరీగా సెయిలింగ్

హుసేన్‌సాగర్ వేదికగా సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ ఆధ్వర్యంలో యూత్ ఓపెన్ రెగెట్టా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఆదివారం బలమైన ఈదురు గాలుల కారణంగా అప్టిమిస్టిక్ గ్రీన్ విభాగంలో రేసులను వాయిదా వేయాల్సి వచ్చింది. అప్టిమిస్టిక్ మెయిన్ ఫ్లీట్‌లో ఎన్‌వైఎస్‌సీకి చెందిన రిజ్వాన్ అగ్రస్థానంలో నిలువగా, బాలికల కేటగిరీలో శ్రింగారి రాయ్ టాప్‌లో నిలిచింది. ఐఎల్‌సీఏ 4 క్లాస్ బాలుర విభాగంలో రమాకాంత్, తులసి సత్తాచాటారు. 420మిక్స్‌డ్ క్లాస్‌లో టీఎస్‌ఏ క్లబ్‌కు చెందిన తనూజ కామేశ్వర్, శ్రవణ్ అగ్రస్థానంలో నిలువగా, 29ఈఆర్ క్లాస్‌లో అజయ్, సత్యమ్ అద్భుత ప్రదర్శన్‌తో ఆకట్టుకున్నారు.

# జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- విజేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం



**చట్టం,హనుమకొండ ప్రతినిధి:** జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని అంచూరి ఫంక్షన్ హాలులో ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం2025 నమస్తే తెలంగాణ ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం, ముల్కనూర్ సాహితీ పీఠం సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీల విజేతలు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో సమాజంలో ఉన్నటువంటి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియాలంటే చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఇందుకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయం జ్ఞానానికి వేదిక నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజా గ్రంథాలయాలు ఏర్పాటు ద్వారా సమాజ నిర్మాణానికి అంకురార్పణ చేయాలన్నారు. గ్రంథాలయం సమాజానికి ఉపయోగపడాలన్నారు. నేటి సమాజంలో బంధాలు తగ్గిపోతున్నాయని అన్నారు. సమాజంలో చిన్న చిన్న కారణాల వల్ల అనేక అనర్థాల వరకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. విద్యను అందుకు పుచ్చుకున్న వారు జీవితంలో ఎదిగారని అన్నారు. విద్యకు ఎవరూ కూడా దూరంగా ఉండవద్దని, చుట్టూ ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. సామాజిక స్పృహ ను కలిగి ఉండాలని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ కథోత్సవానికి 470 కథలు రావడం గొప్ప విషయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కథలు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో ముల్కనూరు ప్రజా గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు సాహిత్యానికి ముల్కనూరు వేదిక గా నిలవడం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ సొంత ఊరికి సహాయపడాలనే ఉద్దేశంతో పలువురుతో కలిసి ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 12లక్షలు గ్రంథాలయ అభివృద్ధికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయంలో చదువుకున్న వారిలో దాదాపు 30మంది వరకూ వివిధ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కథోత్సవానికి హాజరయ్యారని తెలిపారు. సాహిత్యానికి ముల్కనూర్ సాహితీ పీఠం పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కథోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు యువతకు సూచించారు. ఇక్కడి యువత సివిల్స్ లో విజయం సాధించాలన్నారు. సాహిత్యం పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి

సాహిత్యంలో ముల్కనూర్ ను మోడల్ గా తీసుకెళ్లాలని సూచించారు. తెలుగు వారంతా ఒక్కటే అనే విధంగా కథోత్సవ పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంట్ లో గళమెత్తిన విషయం ఇంకా మనుసులో నిలిచి ఉందని, తన జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ముల్కనూర్ సాహితీ రథచక్రం ముందుకు కదలాలని ఆకాంక్షించారు. సహకార సంఘం, డెయిరీ నిర్వహణ తో ఎంతో గుర్తింపును ముల్కనూర్ సాధించిందన్నారు. ములుకనూరు పేరు మొలకనూరు అని అన్నారు. సమాజంలో వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయని. అలాంటి వృద్ధులకు ప్రజా గ్రంథాలయం పొద్దుపోడుపు కావాలని ఆకాంక్షిచారు. ములుకనూరు ఎంతో గొప్ప ఊరు అని పేర్కొన్నారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు వంగ రవీందర్, కోశాధికారి లక్ష్మయ్య, ముల్కనూరు సాహితీ పీఠం కమిటీ ప్రతినిధులు, పలువురు కవులు రచయితలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లాపరకాల నియోజకవర్గం

### పరకాలలో పర్యటించిన కేటీఆర్



**చట్టం / పరకాల :** గిఫ్ట్ ఏ స్మైల్ Gift A Smile కార్యక్రమంలో భాగంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పోచంపల్లి ఫౌండేషన్ వారి సౌజన్యంతో పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ లో మహిళలకు కుట్టు మిషన్లు,కేసీఆర్ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కేటీఆర్ .ఈ సందర్భంగా పరకాల, నడికుడ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు,కేసీఆర్ కిట్లు అందచేశారు.అనంతరం పరకాల మండలంలోని నాగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అదేవిధంగా మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు.

## కొప్పూరు కొత్తపల్లి బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




**చట్టం,హనుమకొండ ప్రతినిధి:** భీమదేవరపల్లి మండలం కొప్పూరు నుండి కొత్తపల్లి రోడ్డు వరకు రూ. 329 లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీరాజ్ అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి బ్రిడ్జిని ప్రారంభించారు. అదేవిధంగా కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద త్రిశూలం చౌరస్తా కు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పుట్టగొడుగుల్లా వేలుస్తున్న ఫర్టిలైజర్ షాపులు

**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టణంలోని మన గ్రోమోర్, అదేవిధంగా ఇతర వివిధ ఫెర్టిలైజర్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారులు నిఘా కొరవడడంతో రైతులను వ్యాపారులు నిలువున దోచుకుంటున్నారు.భూమిని సేద్యం చేసి,సాగు చేసినటువంటి పైరును కాపాడుకునేందుకు రైతులు నాన్నా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా పంటను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న ఆరాటాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. యూరియా బస్తా,ఇతర పురుగుల మందులు కావచ్చు, దీనినే ఆసరాగా చేసుకుని కొందరు ఫర్టిలైజర్ షాపుల యాజమానులు పురుగుల మందులు, గులకలు కొనా ల్సిందేనని,కొంటేనే బస్తాలు ఇస్తామని కండిషన్ పెడుతున్నారని, కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు ఆవేదనకు గురై ఫర్టిలైజర్ షాపుల యజమానులపైన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన లోపం వల్లన తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు అధికా రుల తీరుపై మండిపడుతున్నారు.
కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న ఫర్టిలైజర్ షాప్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇచ్చే విధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు..

- పుట్టగొడుగుల్లా వేలుస్తున్న ఫర్టిలైజర్ షాపులు
- ఫర్టిలైజర్ షాపులపై అధికారుల నిఘా కరువు
- అధిక ధరలతో ఫెర్టిలైజర్ విక్రయాలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని వ్యవసాయ అధికారులు





### ఉస్మానియా శతాబ్ది ఉత్సవంలో ఓని

## విద్యార్థికి అరుదైన అవార్డు

**చట్టం, బాసర :** హైదరాబాద్ మహానగరంలోని రాష్ట్రంలోని చాలా కళాశాలలో ఉన్న అత్యున్నత కళాశాల గత పురాతనమైన ఉస్మానియా యూనివర్సిటీ ఉండగా శనివారం కళాశాల శతాబ్ది ఉత్సవంలో భాగంగా. కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా వాటిలో నిర్మల్ జిల్లా బాసర మండలం ఓని గ్రామానికి చెందిన ధారబోయిడి గంగాధర్ శాంతాబాయి దంపతులకు ఏకైక పుత్రుడు అశోక్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చేపట్టగా అశోక్ ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలు వాటి సమస్యలు అనే శీర్షికన పై వ్యాసం రాయగా రాష్ట్రంలోని వ్యాసరచన పోటీలో మొదటి స్థానం పొంది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రశంసపాత్రంతోపాటు మెమోటోతో సత్కారం అందుకున్నారు. ఈ ఉస్మానియా యూనివర్సిటీ బ్రిటిష్ ఉస్మానియా కాలంనాటి కళాశాల ఉండగా ఇక్కడ ఎందరో విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదివి ఇప్పటివరకు ఐఏఎస్ ఐపీఎస్ క్యాటరులతో మంచి మంచి వ్యాపార రంగంలో ఉన్నత స్థానంలో కలిగి ఉన్న విషయం విదిత్యే అయితే ఇటీవల అశోక్ తమ విద్య వ్యాసం మొదటి తరగతి నుండి 5వ తరగతి వరకు సొంత గ్రామంలోని విద్య కోసం అభ్యసించి పదవ తరగతి వరకు కౌటా గ్రామంలో చదవగా ఇంటర్ డిగ్రీ ముధోల్ ఆదిలాబాద్ లో చదివి పేజీలో మంచి ర్యాంకు సాధించి ఎకనామిక్స్ లో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ సాధించగా ప్రస్తుతం చివరి సంవత్సరంగా చదువుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా చట్టం పత్రికతో మాట్లాడుతూ ఇక్కడ కొన్ని వందల విద్యార్థులు వ్యాసరచన పోటీలు తదితర పోటీలలో పోటీ పరీక్ష రాయగా నాకు అరుదైన గౌరవం దక్కి మొదటి స్థానంలో బహుమతి లభిస్తుందని ఊహించలేని స్థితిలో ఈ బహుమతి రావడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందని తమ ఆవేదనతో తెలిపారు. ఈ సందర్భంగా వారి మిత్ర బృందంతో పాటు గ్రామస్తులు తోటి స్నేహితులు బంధువులు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించి మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపు

**చట్టం ఇందూరు:** ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందున్నప్పటికీ, రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని, ఇకపై రాజకీయంగా కూడా ఎదిగి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. శ్రీరామ గార్డెన్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య పట్టణ సంఘం, అనుబంధ సంఘాల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు ఘన స్వాగతం పలికారు. సమ్మేళనంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ, 1944లో స్థాపించిన ఆర్యవైశ్య సంఘానికి ఘనమైన చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు సమాజ సేవకు మారుపేరని, అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం, ఆధ్యాత్మికం వరకు అన్ని రంగాలలో సేవలు అందించడంలో ముందుంటారని కొనియాడారు. సంపద సృష్టించడంలో ముందుంటూ 80% పన్నులను ప్రభుత్వాలకు చెల్లిస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా ఆర్యవైశ్యుల సేవ ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.

**EWS రిజర్వేషన్లు, ప్రజాస్వామ్యబద్ధ ఎన్నికలు**

స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని, అయితే బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలోని పేదల గురించి ఆలోచించి 10% EWS రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీజేపీకే దక్కుతుందని ధన్‌పాల్ పేర్కొన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం, దాని అనుబంధ సంఘాల ఎన్నికల్లో ధర్మం గెలిచిందనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఎన్నికల గురించి కొంతమంది ఎక్కువగా ఆలోచించి నవ్వులపాలు కావద్దని విజ్ఞప్తి చేశారు. ఓటమిని అంగీకరించడం కూడా విజయానికి తొలిమెట్టు అని, దానికి తనే నిదర్శనమని తెలియజేశారు. నూతనంగా గెలిచిన వారందరినీ అభినందిస్తూ, ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష, కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



# కాంగ్రెస్ నాయకులను గ్రామగ్రామాన నిలదీయండి

- వరంగల్‌లో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు




**చట్టం నిజామాబాద్ :** రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామగ్రామాన నిలదీయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత వరంగల్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కోసం రాహుల్ గాంధీని తీసుకొచ్చి వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు రైతు డిక్లరేషన్ చేయించారని, అయితే అందులోని ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేకపోయిందని ఆమె మండిపడ్డారు.

**రైతు డిక్లరేషన్ హామీల అమలుపై ప్రశ్నలు**

రైతు డిక్లరేషన్ వల్ల వరంగల్ రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేశారు. నమ్మి ఓటేసిన రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఏం శిక్ష వేయాలి? అని కవిత ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మళ్లీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ అమలుకు పూనుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రుణమాఫీపై మోసం: రైతు డిక్లరేషన్‌లో మొట్టమొదటి అంశం రుణమాఫీ హామీ అని గుర్తు చేసిన కవిత, రుణమాఫీని సాగదీసి సాగదీసి అమలు ప్రకటించినా, 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీని నమ్మి అనేక మంది రైతులు కొత్తగా రుణాలు తీసుకున్నారని, కానీ వారి రుణాలను మాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.కౌలు రైతులను విస్మరించిన సీఎం: కౌలు రైతులకు ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి కౌలు రైతుల గురించి మాట్లాడటం లేదని, కౌలు రైతులను మరిచిపోయినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఏం శిక్ష వేయాలని నిలదీశారు.

**రైతుబంధు, మద్దతు ధరపై నిర్లక్ష్యం:**

రైతుబంధు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టడానికి ఇటీవల రైతు భరోసాను ప్రకటించారని విమర్శించారు. అన్ని పంటలకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, మద్దతు ధరపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతు కూలీల హామీ గాలికి: రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, కోటి ఉపాధి హామీ కార్డులు ఉంటే కేవలం 20 లక్షల మందికే ఇస్తామన్నారని, కానీ వారికి కూడా ఇచ్చిన పాపాన పోలేదని కవిత ధ్వజమెత్తారు.

**ఇతర అంశాలపై కవిత వ్యాఖ్యలు**

ధరణి, భూమాత: ధరణితో నష్టం జరిగిందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందని, కాంగ్రెస్ తెస్తానన్న భూమాత ఎక్కడా కనిపించడం లేదని, పాత ధరణి వ్యవస్థనే బాగుందని రైతులు అంటున్నారని కవిత పేర్కొన్నారు.నకిలీ విత్తనాలు: నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం ఊదరగొట్టిందని, కానీ నకిలీ విత్తనాలను కట్టడి చేయడానికి ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు, వరంగల్ అభివృద్ధి సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వరంగల్ అభివృద్ధికి కేసీఆర్ మొదలుపెట్టిన పనులను ముందుకు తీసుకెళ్లకుండా రేవంత్ రెడ్డి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.ములుగు ఎయిర్ పోర్టు ములుగు ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమ పేరు పెట్టాలని, దీనిపై కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రికి లేఖ రాస్తామని కవిత తెలిపారు.

**తెలంగాణ జాగృతి కృషి**

ఆగస్టు 6న జయశంకర్ జయంతి ఉత్సవాలను వరంగల్‌లో తెలంగాణ జాగృతి పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని కవిత వెల్లడించారు. రైతుల పొలాల్లోకి కృష్ణా, గోదావరి నీళ్లను మళ్లించాలని తెలంగాణ ఉద్యమం సాగిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడక ముందు 1213 సంవత్సరాల్లో 789 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి అప్పటి ప్రభుత్వం దాదాపు 400 మంది రైతు కుటుంబాలకు రూ. 5 లక్షలు ఇచ్చిందని తెలిపారు. మిగతా వారికి చట్టరీత్యా సహాయం చేయలేకపోతే, తెలంగాణ జాగృతి తరపున 389 మంది రైతు కుటుంబాలకు నాలుగేళ్ల పాటు ప్రతీ నెల రూ. 4500 పెన్షన్‌గా అందించామని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై, రైతుల కోసం తెలంగాణ జాగృతి సంస్థ ఎంతో కృషి చేసిందని, రైతు సమస్యలను తీరడంపై శాస్త్రవేత్తలతో కూడా చర్చలు జరిపిందని కవిత వివరించారు. రైతుల కోసం కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులను బాగు చేశారని ఆమె గుర్తు చేశారు.

## షేక్ ఫరీద్ ని సన్మానించిన ఎమ్మెల్యే..



**చట్టం న్యూస్ జహీరాబాద్:** పవిత్ర హజ్ యాత్ర విజయవంతంగా పూర్తి అయిన శుభసందర్భంగా మాజీ రైల్వే బోర్డు మెంబర్ అయినటువంటి షేక్ ఫరీద్ ఆదివారం జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు గారిని మర్యాదపూర్వకంగా షేక్ ఫరీద్ కలిసారు. ఈ శుభసంధర్భంగా అనంతరం ఎమ్మెల్యే ,షేక్ ఫరీద్ ని సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు..

## 17 ఆగస్టున జరిగే జిపి కార్మిక సభలను విజయవంతం చేయండి



**చట్టం శంకరపట్నం :** కరీంనగర్ జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగో మహాసభ హుజురాబాద్ పట్టణ కేంద్రంలో 17 ఆగస్టు జరుగుతాయని వీటిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలం గ్రామపంచాయతీ కమిటీ సమావేశం ఆదివారం రోజున ఎలుక పెల్లి సారయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించడం జరిగినది. యొక్క సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన కొప్పుల శంకర్ మాట్లాడుతూ, పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం కనీస వేతనం నిర్వహిస్తామని చెప్పడం జరిగిందని, ఇప్పటికీ అనేకమార్లు ఆందోళన పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కరించకుండా పంచాయతీ కార్మికులను చులకన భావంతో చూస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల యొక్క కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, మల్టీపర్పస్ జీవోను రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఇ ఎస్ ఐ, ప్రమాద బీమా, గాడ్ డ్యూటీ సౌకర్యాలు కల్పించాలని, మల్టీపర్పస్ వర్కర్ గా ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికులను పేర్లు వెంటనే నమోదు చేయాలని, అర్హులైన కార్మికులందరినీ సహాయ కార్యదర్శిగా నియమించాలని, ప్రతినెల 1వ తేదీ నుండి పదవ తేదీ లోపు వేతనాలు అందించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధన కోసం జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసేందుకు ఈ మహాసభ తోడ్పడుతుందని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చట్టం రామాయంపేట :** నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35)ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారా గౌడ్, వొజ్జ కనకరాజు, కొమురయ్య దుండిగల లింగం, ఐలయ్య, నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టుకున్న పెద్దపల్లి పోలీసులు



**చట్టం రామగుండం కమిషనరేట్:** జల్సాలకు అలవాటు పడి గంజాయి అమ్మడం వ్యాపారం గా మలుచుకొని అమాయక యువతను గంజా మత్తుకు బానిసలను చేస్తున్న నిందుతుడు అయిన అంగడి సాంబయ్య అరెస్ట్. భూపాలపల్లి కి చెందిన నిందుతుడు బిల్డింగ్ కు సీలింగ్ పనులు చేస్తూ జివిస్తాడు. ఆ డబ్బులు తన అవసరాలకు, జల్సాలకు సరిపోక సులువుగా డబ్బుల సంపదిచాలనే ఉద్దేశంతో, గత కొన్ని రోజులు గా ఒరిస్సా కు చెందిన రమేష్ అను వ్యక్తి సహాయం తో ఛత్తీస్ ఘడ్, రాష్ట్రం, సుకుమా జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయిని కొని ఆటో ఇంజన్ కింద భాగం లో ప్యాక్ చేసుకొని మంచిర్యాల ఏరియాలో అవసరమైన వారికి ఎక్కువ ధరలకు అమ్మడం అలవాటుగ చేసుకొన్నాడు. ఈ క్రమంలో ఆదే విధంగా 27072025 రోజున నిందుతుడు ఆటోలో గంజాయి ప్యాకెట్ లను ప్యాక్ చేసుకొని పోలీస్ నిఘా ను తప్పించుకుంటూ మంచిర్యాల కు వెళ్తుండగా, పెద్దపల్లి శివారులో ఫ్లై ఓవర్ దగ్గర పోలీస్ ల తనిఖీలో పట్టుకోగా 41. 88 kgs గంజాయిని రూ. (సుమారు 21 లక్షల విలువ గల) గంజాయిని ఆటోతో సహా పట్టుకోవడం జరిగింది. ఇట్టి నేరం లో పెద్దపల్లి సీఐ కే.ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు, జె.లక్ష్మణ్ రావు, నరేష్, కోటేశ్వర్ సిబ్బంది హెచ్సి లు అనంతరెడ్డి, స్వామి కానిస్టేబుల్స్ కే.ప్రభాకర్, కే. సతీష్, ఎన్. రాజు మరియు ఎం. అనిల్ కుమార్ లను పెద్దపల్లి డీసీపీ, పి.కరుణాకర్ అభినందించారు.

## లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** లైసెన్స్డ సర్వేయర్ల కోసం ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ అనంతరం ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేయర్లుగా శిక్షణను పొందిన అభ్యర్థుల నిర్వహించిన పరీక్షా సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. లైసెన్స్డ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించామని 150 మంది అభ్యర్థులకు గాను 14 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్, డిపిఓ దేవకీదేవి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సునీత ఉన్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

**చట్టం మెదక్ ప్రతినిధి :** భారీ వర్షాల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ఆదివారం హవేలీగాన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది.. రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్నదగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.

## మా గ్రామాన్ని అభివృద్ధి చేయండి

- ఝూరీ గ్రామస్తుల ఆందోళన
- భైంసా బోకర్ చౌరస్తా బెల్తరోడ వద్ద ధర్నా



**చట్టం, తానూర్ ;**నిర్మల్ జిల్లా తానురు మండలం ఝూరీ గ్రామస్తులు ఆదివారం భైంసా బోకర్ ప్రధాన జాతీయ రహదారిపై బెల్తరోడ గ్రామంలో చౌరస్తా వద్ద ఝూరీ గ్రామస్తులు అందరూ కలిసి సామూహికంగా ప్రధాన రహదారిపై ధర్నాకు పూనుకున్నారు గత కొన్ని సంవత్సరాల కాలం నాటి నుండి బోల్సా గ్రామం నుండి దాదాపు పది కిలోమీటర్ల మేర మా గ్రామం ఉండగా ఇప్పటివరకు రోడ్డు మరమ్మత్తులు వాగుపై వంతెన నిర్మాణ పనులు లేకపోవడంతో వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తున్న వాగునుండి భీభత్సంగా వరద నీరు ప్రవహించడంతో గ్రామస్తుల రాకపోకలు స్తంభించి పోయింది. దీనితో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యేలకు ఎన్నో మార్లు తమ ఆవేదన తెలుపగా స్పందించలేకపోవడంతో ఈ ధర్నాకు పూనుకోవడం జరిగిందని అన్నారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామం దట్టమైన అడవిలో చిట్టచివరన తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా తానుర్ మండలం ఝూరీ గ్రామం ఉన్న విషయం అందరికీ తెలుసు గ్రామంలో ఎటువంటి పండుగలు వేడుకలు జరిగిన వేసవికాలంలో సైతం గ్రామానికి చేరుకోవాలంటే గుంతల రోడ్డుతో అందరూ బంధువులు పలువురు జంపుతున్నారు ఇప్పటికే గ్రామంలో పాఠశాల ఉండగా ఉపాధ్యాయులు ఈ గ్రామానికి మేము రాలేకపోయామని అంటూ తెలుపగా పాఠశాల మూసి పోయే స్థితిలో ఉందని ఆధునిక యుగంలో మా బ్రతుకులు ఏమైనా మా పిల్లల భవిష్యత్తు కోసం చదువుకోవాలంటే శుద్దుల దూర ప్రాంతాలకు వెళ్లాలని సమయంలో ముఖ్యంగా వర్షాకాలంలో చాలా ఇబ్బందికరంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు దిగివచ్చే వరకు ఈ ధర్నా ఆగేదే లేదంటూ భీష్మించి వారు మా సమస్యలు తీర్చే వరకు గ్రామ అభివృద్ధికి తోడ్పడే వరకు ఇలానే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కూర్చుంటామని హెచ్చరించారు.

## భారీ వర్షా ల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిపి సాయి చైతన్య వెల్లడి



**చట్టం నిజామాబాద్:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు పెరిగి వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని సీపీ హెచ్చరించారు. చెరువుల మత్తడుల వద్దకు వెళ్లవద్దని, సురక్షిత దూరంలో ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, విద్యుత్ తీగలు తెగిపడిన చోట్ల దూరంగా ఉండాలని ఆయన కోరారు.పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు ప్రత్యేక విజ్ఞప్తి పిల్లలను ఒంటరిగా లేదా స్నేహితులతో కలిసి ఈతకు పంపవద్దని, వారి భద్రతపై తల్లిదండ్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని సీపీ నొక్కి చెప్పారు. నీటి లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఏదైనా ప్రమాదం జరగకముందే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని తెలిపారు. రోడ్లపై చెట్లు విరిగి పడే అవకాశం ఉన్నందున ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తమ పరిధిలోని పోలీస్ వారికి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సీపీ తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీస్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

## ఐక్యమత్యంతో హక్కులను సాధించుకుందాం




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** జర్నలిస్టు వృత్తి ఏ రాజకీయం కాదు... ఇది ప్రజల కోసం చేసే పవిత్రమైన సేవ. అలాంటి సేవను చేసే జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఎప్పుడూ ఒకే వేదికపై నిలవాల్సిన అవసరం ఉందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య పిలుపునిచ్చారు.శ్వాస తీసుకునే ప్రతీ జర్నలిస్టుకీ అండగా నిలబడే లక్ష్యంతో టిడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన షాద్‌నగర్ డివిజన్ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. నగర శివారులోని స్వదేశీ కంట్రీసైడ్ రిసార్ట్స్ వేదికగా ఈ సమావేశం కనివినీ ఎరుగని రీతిలో జరిగింది.ఈ కార్యక్రమంలో 77 మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకొని, టిడబ్ల్యూజేఎఫ్ కుటుంబంలో చేరారు. సీనియర్ జర్నలిస్టుల సన్మానాలు, కొత్త సభ్యుల చేర్చికలుపు, సమస్యలపై చర్చలు ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. వృత్తి పట్ల ఆత్మీయత ఉన్న జర్నలిస్టులే సమాజానికి దిక్సూచి. అటువంటి విలువలతో పని చేసే కేపీ వంటి పాత్రికేయుల భావజాలానికి టిడబ్ల్యూజేఎఫ్ వేదికే సరైనది," అని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ అన్నారు.అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీలు, ఇళ్ల స్థలాల కోసం ఉద్యమాలు మరింత ఉద్ధృతం చేయాలని, రాబోయే రోజుల్లో ఒక్కో సమస్యపై మైలురాళ్ల ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వృత్తి పవిత్రం... దానిని అపవిత్రం చేయొద్దు. మోహన్ రెడ్డి"ఇది ఉద్యోగం కాదు, ఉపాధి కోసం మాత్రమే చేసే పని కాదు. ఇది ఆశయంతో చేసే సర్వీస్" అంటూ, సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి భావోద్వేగంగా మాట్లాడారు. వృత్తిని పరిరక్షించుకోవడం ఒక్కో జర్నలిస్టు బాధ్యత అని, యూనియన్‌లు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి అని హితవు పలికారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శి సైదులు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ..ప్రతి జిల్లాలో మహాసభలు నిర్వహించి, వాటి అనంతరం ఉద్యమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు..భవాని వేణుగోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సారపు రమేష్ కుమార్, మన్సూర్ అలీ ఖాన్, రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, మధు, రాజశేఖర్, మసలీయుద్దీన్,పాల్గొన్నారు.

## ముగిసిన బిజెపి మండల ప్రశిక్షణ తరగతులు




**చట్టం, నిర్మల్ ప్రతినిధి** నిర్మల్ పట్టణంలోని గత రెండు రోజుల నుండి కొనసాగుతున్న భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆదివారం ముగిశాయని ముదురు నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ అనంతరం వారు మాట్లాడుతూ... దేశ రాష్ట్ర అధిష్టానం మేరకు ప్రతి జిల్లాలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులతో ప్రత్యక్ష సమావేశమై రానున్న సంస్థ గత ఎన్నికల్లో భాగంగా వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి గ్రామం నుండి రాష్ట్రస్థాయి దేశం వరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడుల పనిచేసి అహర్నిశలు కష్టపడి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరుతూ ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మండల అధ్యక్షుల ప్రశిక్షణ తరగతుల కార్యక్రమంలో ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, ఎంపీ గోడం నగేష్, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేద్దాం

- ఎన్నార్ అభిమాన నిర్వాహకులు వెల్లడి



**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టణానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, ప్రముఖ వాగ్గేయకారులు, గొప్ప ప్రజాస్వామికవాది ఎన్నార్ జహీరాబాద్ ప్రాంతానికి చేసిన అనేక రకాల సేవలకు గుర్తింపుగా వచ్చే నెల ఆగష్టు 3 న పట్టణంలోని గల ఎన్ కన్వెన్షన్ పంక్షన్ హాల్ నందు నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా జహీరాబాద్ ప్రాంతంలో గల ఎన్నార్ అభిమానులు నిర్ణయించి సన్మాహక సభను ఏర్పాటు చెయ్యడం జరిగింది. అంతేకాకుండా ఇట్టి సన్మాన సభకు ప్రముఖ వక్తలు, ప్రముఖ గాయకులు, అభిమానులు ,వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. త్వదర ఇట్టి కార్యక్రమాన్ని జహీరాబాద్ ప్రాంత వాసులంతా, అలాగే ఎన్నార్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు,పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి : కేటీఆర్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు, ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా,భూపాలపల్లి నియోజకవర్గం లోని మొగుళ్లపల్లి మండలంలో పర్యటించారు, తొలుత మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామ దివంగత మాజీ సర్పంచ్ కొడాలి కొమురయ్య యాదవ్ విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మొగుళ్లపల్లిలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు ఈ కార్యక్రమానికి , మండల పార్టీ అధ్యక్షుడు బల్గురు తిరుపతిరావు అధ్యక్షత వహించగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి కేటీఆర్ పర్యటనను పర్యవేక్షించారు బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి తప్పుడు కేసులను బనాయిస్తున్నాడని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. రైతులు యూరియా దొరకక చెప్పులు క్యూ లైన్ లో పెట్టిన దుస్థితి మళ్లీ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ ఉందని చేతకాని మాటలు చెబుతున్నారని అన్నారు. కెసిఆర్ హయాంలో కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలను అమలుపరచిన ఘనత కెసిఆర్ అని తెలిపారు. రైతుబంధు ఎగ్గొట్టి రైతులను మోసం చేశాడని ఒంటరి మహిళలకు 2500 పెన్షన్ దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని అమలు చేయలేని హామీలు ఇచ్చి ఓట్లను దండుకున్నాడని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలకు మళ్లీ మంచి రోజులు రావాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి సత్యవతి రాథోడ్, పుట్ట మధు, దాస్య వినయ్ భాస్కర్ మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని మాజీ జెడ్పిటిసి జోరుగా సదయ్య మాజీ సర్పంచ్ నైన కంటి ప్రభు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్



**చట్టం, శంకరపట్నం ::** గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని గొర్రెలు మేకలు పెంపకందారుల సంఘం (GMPS)జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ అన్నారు. ఆదివారం శంకరాపట్నం మండల కేంద్రములో సంఘం సమావేశం మండల అధ్యక్షుడు కెషవేని రవి యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గొర్ల కాపరులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు అని అన్నారు. గ్రామ స్థాయి నుండి ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సహకార సంఘాలు బలోపేతం చేస్తే కొంత వరకు గొర్ల కాపరుల సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని కానీ జిల్లావ్యాప్తంగా 243 సహకార సంఘాల ఉండగా 130 సంఘాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని శంకరపట్నం మండలంలో పూర్తిస్థాయిలో ఎన్నికలు నిర్వహించలేదని 18 సంఘాలకు గాని 5 సంఘాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారని అన్నారు. మిగితా సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. అలాగే గొర్రెలు మేకల కు ఉచిత నట్టల నివారణ మందులు ప్రభుత్వం ఇవ్వక 3 మూడు సంవత్సరాల కాలం అవుతుందని వెంటనే ప్రభుత్వం గొర్ల కు నట్టల నివారణ మందులు అందించి ఆర్థికంగా నష్టం కలగకుండా చూడాలని పశు వైద్య శాలల్లో మందులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం మండల గౌరవ అధ్యక్షులు గొర్ల కొమరయ్య యాదవ్, మండల కార్యదర్శి కన్నెవెణి తిరుపతి యాదవ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ సంపత్ కురుమ, గద్దపాక సహకార సంఘం అధ్యక్షుడు జంగ జైపాల్ యాదవ్ , ముక్కెర కొమురయ్య యాదవ్, దొంగల తిరుపతి యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, భూస తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో నూతన రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక



**చట్టం రామాయంపేట :** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం నూతన రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రెడ్డి నూతన అధ్యక్షుడిగా వై.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గా వై.నాగిరెడ్డి కార్యదర్శిగా వై.నారాయణ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘ సభ్యులందరం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అందరూ రెడ్డి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన తెలంగాణలోనే తొలివారాహి ఆలయం దర్శించుకుని ఆనందించిన లక్షెట్టిపేట భక్తులు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని అమ్మ వెంచర్‌లో నిర్మాణంలో ఉన్న శ్రీ వారాహి మాత ఆలయం శ్రావణమాసం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది . ఆదివారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట నుండి సుమారు 30 నుండి 40 మంది భక్తులు ప్రత్యేకంగా ఈ ఆలయానికి వచ్చి దర్శనం చేసుకున్నారు. తెలంగాణలో మొదటిసారిగా నిర్మాణం పొందుతున్న వారాహి మాత ఆలయాన్ని చూడడానికి భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు. ఆలయం నిర్మాణం ప్రగతిని పరిశీలించి, ఆలయం పునాది నుండి ఇప్పటివరకు తీసుకున్న అభివృద్ధి చర్యలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేకంగా అర్చన, పూజ కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్వహించింది. దర్శనం అనంతరం వచ్చిన భక్తులు "మన తెలంగాణలో ఇంత భక్తి శ్రద్ధలతో వారాహి మాత ఆలయం నిర్మిస్తున్నందుకు ఆలయ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు" తెలిపారు. శ్రావణమాసం ఇలా భక్తులు పెద్ద ఎత్తున రావడంతో ఆలయం విశిష్టత మరింత పెరుగుతోంది. ఆలయం పూర్తవ్వగానే తెలంగాణలోని అన్ని మూలల నుండి భక్తులు వచ్చే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

CHATTAM NEWS

నిజామాబాద్
సోమవారం
28.07.2025



# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

▸ **తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**




**చట్టం వరంగల్ ప్రతినిధి :** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు . పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్..నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు. ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం* భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, టియుడబ్ల్యూజే (ఐజె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్, ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్, తాళ్ళ పద్మావతి, విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను భుజాన వేసుకొని ముందుకు వెళుతున్న నవీన్ గుప్తా



**చట్టం, శివ్వంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రం మాజీ సర్పంచ్, యువ నాయకులు పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా, అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో తీర్థ పుచ్చుకున్న విషయం అందరికీ తెలిసిందే, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి, ఆవుల రాజిరెడ్డి, అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, తదితర ముఖ్య నాయకుల ద్వారా పార్టీ అధిష్టానం వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన మొదలుపెట్టినప్పటి నుండి శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించిన పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతూ నవీన్ గుప్తా పార్టీ బాధ్యతలను భుజాన వేసుకొని విజయవంతానికి శ్రమిస్తూ వస్తున్నారు, ప్రభుత్వ పాలన మొదలై 15 నెలలు అవుతున్న నవీన్ గుప్తా వెనుకాడకుండా తన సొంత డబ్బులు ఖర్చు చేస్తూ ప్రతి కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలను, వెంటబెట్టుకొని ముఖ్య నేతలను శివ్వంపేట మండలానికి ఆహ్వానిస్తూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ముందుకు వెళ్తున్నారు, పార్టీకి సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన నవీన్ గుప్తా స్వగృహంలోని తాను ఏర్పాటు చేసిన క్యాంప్ ఆఫీసులో జిల్లా, నియోజకవర్గ, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్కడే సమావేశాలు, ప్రభుత్వ మంజూరు చేసిన పథకాలు లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కూడా నవీన్ గుప్తాకి పార్టీ కి రోల్ అప్పగిస్తూ విజయవంతం చేయాలని సమాచారం అందిస్తున్నారు.

## ఒక్కటైన బలగం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** వారంతా వేరు వేరు కుటుంబాలకు చెందిన వారు. వేరు వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. కానీ వారిని రక్త సంబంధం ఒక్క చోట కలిపింది. వివరాల్లోకి వెళ్తే... యాదాద్రి జిల్లా రాజాపేట కు చెందిన వల్లంకొండ లక్ష్మినారాయణ దంపతులకు నలుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు. వారి పిల్లలు, మనవళ్ళు, మనవరాళ్లు, వారి పిల్లలు కలిసి సుమారు రెండు వందల మంది ఆదివారం మర్కూక్ మండలం మామిడ్యాల్ గ్రామంలోని ఓ రిసార్ట్ లో ఒక్క చోట చేరి ఆనందంగా గడిపారు. పిల్లలు ఆట పాటలతో ఉత్సాహంగా గడపగా, పెద్దలు ముచ్చట్లతో ఆత్మీయతను పంచుకున్నారు. పాల్గొన్న వారిలో వైయస్సార్ సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా తదితరులు ఉన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ మోహన్ రెడ్డి



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని కందర్ పల్లి చౌరస్తా లో ఆదివారం నాడు ఎస్సై మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను ముమ్మరము చేసినారు వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులకు ఆర్ సి బుక్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ మరియు ద్విచక్ర వాహనాలకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు, వాహనాలపై ఉన్న పెండింగ్ పెనాల్టీలు క్లియర్ చేసుకోవాలని అలాగే అన్ని రకాల వాహనాల ధ్రువీకరణ పత్రాలు సరిగా ఉంచుకోవాలని లేనిపక్షంలో వాహనాలపై జరిమానాలతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ వాహన సంచిలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆహ్లాదంగా ఆత్మీయ సమ్మేళనం



**చట్టం, బీబీపేట్ :** 2000 2001 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ ఒకే పాఠశాలలో చదువుకున్న ఆ మిత్రులు 25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఉత్సాహానికి అవధులు లేవు. బీబీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత ( బాలుర ) పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన కాశీనాథ శర్మ, మాధవరెడ్డి, విజయకుమార్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య ,తుమ్మ రాంచంద్రం,ఇంద్రసేనా రెడ్డి, ఆనందరావు, విశ్వ మోహన్, ఎల్లం లను ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే వారికి ఎనలేని ఆనందం కలుగుతుందని, కష్టాలకు కృంగిపోకూడదని ,జీవిత లక్ష్యాన్ని చేరుకునేంత వరకు విశ్రమించకూడదని సూచించారు. విద్యార్థులు 25 సంవత్సరాల క్రితం పొందిన అనుభవాలను పంచుకుని ఆనందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైల్వే లైన్లు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేయాలి.సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు




**చట్టం ఆర్మూర్:** కేంద్ర ప్రభుత్వం రైల్వే లైన్లు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఆదివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సిపిఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ క్లాసులకి ప్రిన్సిపాల్ గా కుతాడి ఎల్లయ్య, వ్యవహరించగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ బాబు, మాట్లాడుతూ ప్రధానంగా ఈరోజు కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు జరపటల్లో పూర్తిగా వైఫల్యం చెందుతున్నదన్నారు. అదేవిధంగా ఈరోజు ఏదైతే జమ్ము కాశ్మీర్లో ఉన్నటువంటి పాహల్గాంలో మరణానికి కారకులైనటువంటి ఉగ్రవాదులను ఇంతవరకు పట్టుకొని వాళ్లని శిక్షించినటువంటి పరిస్థితి లేదు. దేశభక్తి పేరుతోటి ప్రజల్ని మభ్యపెట్టి తమ రాజకీయ అధిక్యాన్ని కాపాడుకోవడం కోసం ఈరోజు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉన్నదన్నారు. రెండోవైపు ఈ దేశంలో ఈ జిల్లాకి ఇచ్చినటువంటి అనేక హామీలను అమలు జరపడంలో ఈ జిల్లా నుంచి ఎన్నికైనటువంటి ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రధానంగా సమస్యల పరిష్కారం కోసం ఏమాత్రం ప్రయత్నం చేసినటువంటి పరిస్థితి లేదు అన్నారు. నిజామాబాద్ టు ఆదిలాబాద్ రైల్వే లైన్ ని ఏర్పాటు చేయాలని అనేక రోజుల నుంచి అడుగుతా ఉంటే ఇప్పుడు ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్న తప్ప కార్యరూపానికి దాల్చినటువంటి పరిస్థితి లేదు. అట్లాగే ఈరోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీని నిజామాబాద్ కోఆపరేటివ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఎన్నికల సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. దాని మీద ఇంతవరకు నోరు మెదిపినటువంటి పరిస్థితి లేదు అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం



**చట్టం / పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాను సారం 20వ వార్డులో సాదు స్వర్ణలతశివకృష్ణ, సాదు సుజాత సాయి మోహన్ కృష్ణ లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మెరుగు శ్రీశైలం, మెరుగు శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ లక్కం వసంత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాదు రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

▸ **ఎస్సై దీపక్ కుమార్**




**చట్టం న్యూస్ లింగంపేట్:** వాహనదారులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు లింగంపేట్ మండలకేంద్రం సమీపంలోనీ పెద్దవాగు వద్ద ఆదివారం అయన పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అన్నారు, సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఒకరిని గుర్తించి అతని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, లైసెన్సులు లేకుండా వాహనాన్ని నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను వసూలు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు.

## జర్నలిస్టులు నిరాదారమైన వార్తల జోలికి వెళ్ళకండి

▸ **ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్**




**చట్టం, ఎల్లారెడ్డి :** జర్నలిస్టులు నిరాదారమైన వార్తల జోలికి వెళ్ళొద్దని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కాన్ఫరెన్సర్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ... వార్త సేకరణలో ఎవరి వ్యక్తిగత సెకచకు భంగం కలిగించవద్దన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై ప్రభుత్వానికి విజ్ఞపణలు ఇచ్చామన్నారు. చిన్న పత్రికల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అన్నారు. చిన్న పత్రికల ప్రకటనల డబ్బులు ప్రభుత్వం చెల్లింపుల్లో జాప్యం తగదన్నారు. వెంటనే చిన్న పత్రికలకు ఇచ్చిన ప్రకటనల బిల్లులు చెల్లించాలన్నారు. అర్హతగల జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా చూడాలని టీ జే ఏ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు ప్రభుతాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై టీ జే ఏ ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్టులు సొసైటీ గా ఏర్పడితే ఇండ్ల స్థలాలు పొందే అవకాశం ఉందన్నారు. జర్నలిస్ట్ పిల్లలకు ప్రభుత్వం ఫీజుల్లో రాయితీ ఇచ్చేలా చూడాలన్నారు. 50%రాయితీ జర్నలిస్టు రైల్వే పాస్ ల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తున్నామని, ఇప్పటికే అనేక సార్లు కేంద్ర మంత్రులు, ఎంపీల దృష్టికి తీసుకెళ్లినట్లు జాతీయ జర్నలిస్ట్ సంఘం ఎన్ యూ జే(ఐ). ఉపాధ్యక్షులు ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ అన్నారు. రాజకీయ వార్తలు రాసేటప్పుడు అలోచించి రాయాలని, అలాగే జర్నలిస్టుగా పని చేసే పత్రికలకు కేంద్ర ప్రభుత్వ అనుమతి (ఆర్ఎన్ఐ ) పీఆర్ఐ లాంటి అనుమతులు ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. అక్రిడిటేషన్ వున్నవారే జర్నలిస్టులు అనుకోవద్దు, కేంద్ర ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న అన్ని పత్రికల యాజమాన్యాలు, ఎడిటర్ లు ఇచ్చిన గుర్తింపు కార్డు వున్నవారు కూడా జర్నలిస్టులే అని అన్నారు. సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తూ... ప్రజా సమస్యలపై పోరు చేసే ప్రతీ జర్నలిస్ట్ కు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ జిల్లా కమిటీలతో పాటు, జర్నలిస్టులకు సంబంధించిన అన్ని కమిటీలో టీజేఏ కి ప్రభుత్వం ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. జర్నలిస్టులపై దాడులు సరైంది కాదన్నారు. ప్రభుత్వాలు ఈ విషయంలో కఠిన చట్టాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై 9తీర్మాణాలు చేసి ఆమోదించారు. సమావేశంలో టీ జేఏ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆర్. గౌరీ, ఉపాధ్యక్షులు ఖాసీమ్, కార్య నిర్వాహక కార్యదర్శులు ఖలీల్ హమ్మద్, నసీర్ ఖాద్రి, కోశాధికారి మహమ్మద్ మహమూద్ అలీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగస్వామితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుంత తవ్వారు.... వదిలేశారు

▸ **తరచూ ప్రమాదాలు..ప్రజలు ఇబ్బందులు**

**చట్టం న్యూస్ బాన్సువాడ /(బీర్కూర్) :** గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించడం కోసం మిషన్ భగీరథ సాగునీటి పైప్ లైన్ కోసం ప్రధాన రోడ్డు పక్కనే పెద్ద గుంత తవ్వి వదిలేశారు. దీనితో తరచూ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి పైపులను మరమ్మత్తుల కోసం గత 15 రోజుల క్రితం సాగునీటి పైపు కోసం గ్రామ ప్రధాన రహదారి పక్కనే పెద్ద గుంత తవ్విన గ్రామపంచాయతీ సిబ్బంది, తాగునీటి పైప్ లైన్ మరమ్మతులు చేసి గుంతను పూడ్చడం మర్చిపోవడంతో అదే దారి గుండ వెళ్లే ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలకు వెళ్లే ప్రయాణికులు, చదువుకునే విద్యార్థులు, శ్రావణమాసం సందర్భంగా తిరుమల తిరుపతి దేవాలయం తిమ్మాపూర్ కు వెళ్లే భక్తులు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఆ దారి గుండా ప్రయాణం ప్రమాదం అంచున ప్రయాణం గా మారింది. మిషన్ భగీరథ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని రాత్రి వేళ్లలో అదుపు తప్పి గుంతలో పడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిశాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కొల్పోక ముందే పైప్లైన్ కు మరమ్మత్తులు జరిపి గుంత పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.



## మన బుద్ధ విహార్ మన బాధ్యత



**చట్టం, తానూర్:** బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ఆద్వర్యంలో మన విహార్ మన బాధ్యత అనే పేరుతో ఆదివారం బోల్సా గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో ఉన్న బుద్ధ విహార్ ప్రాంగణం లో ఒక వైపుగా పెరిగిన పిచ్చిమొక్కలు కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు కలసి తొలగించారు.బుద్ధ విహార్ లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి రోజు బుద్ధ విహార్ లో బుద్ధ వందనాలు నిర్వహించాలని పిల్లలకు బుద్ధుడు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి తెలియ జేయాలని భైంసా బుద్ధ విహార్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.బుద్ధ విహార్ లోని మద్యం సేవించి గుట్కాలు నములుతూ బుద్ధ విహార్ లోని రాకూడదని విజ్ఞప్తి చేశారు. బుద్ధ విహార్ లో ఆదివారం నుంచి బుద్ధ వందనాలు ప్రారంభించాలని కోరారు. మీ పిల్లలు తీసుకొని భైంసా బుద్ధ విహార్ కు తీసుకురావాలని అన్నారు. అనంతరం అందరూ కలసి బుద్ధ వందనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ భైంసా కమిటీ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన బౌద్ధ ఉపాసికలు ఉపసకులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో బెదిరించి డబ్బులు దొంగలించిన దుండగులు



**చట్టం, భైంసా :** అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పో ఇంట్లో చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించి రూపాలు 10000 నగదు ఎత్తుకు వెళ్ళిన ఘటన భైంసా మండలంలోని చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా భైంసా మండలం కోతల్గాం గ్రామంలో రఫీ అనే వ్యక్తి ఇంటి తలుపులు బాది తీసి గుర్తుతెలియని దుండగులు ఇంట్లో చొరబడి డబ్బులు ఇవ్వాలి అంటూ చిన్నపాటి కత్తితో బెదిరించి పదివేల నగదు రూపాయలను తీసుకొని తెలిపారు ఇంట్లో లేని సమయంలో ఈ ఉదాంతం మొత్తం జరిగిందన్నారు తెల్లవారు జామున రఫీ ఇంటికి రాదని తల్లి జరిగిన విషయం కుమారుడు రఫీకి వివరించారు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు దీనితో భైంసా పోలీసులు కేసు నమోదు చేసి ఎంతటి వారైనా సరే వారిని పట్టుకొని తీరుతామని యజమాని సభ్యులకు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట పట్టణం లోని శ్రీ విజ్ఞాన భారతి కళాశాల (ఎస్ వి బి ) ఇంటర్మీడియట్ 2001 03 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి పాత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఆత్మీయంగా పలకరించుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చాలా రోజుల తర్వాత స్నేహితులందరం ఒకచోట కలిసి కళాశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్, శేఖర్, సంతోష్, ఇబ్రహీం, లక్ష్మణ్, ప్రభాకర్, లక్ష్మణ్, స్వప్న, కవిత, రజిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.ఆత్మీయ సమ్మేళనంలో 200103 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మిక సందర్శన



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు కంచర్ల వందనా గౌడ్ సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఏవైనా సమస్యలను చైల్డ్ వెల్ఫేర్ విభాగానికి లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఉన్న వసతి సదుపాయాలు, ఉపాధ్యాయుల ప్రవర్తన, విద్యా విధానం, హాస్టల్‌లోని వాష్‌రూమ్ సమస్యల గురించి ఆమె వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల రికార్డులు పరిశీలించడమే కాకుండా, హాజరు శాతం పైగా కూడా అవగాహన పొందారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించిన సమాచారం అందించడంతో పాటు, బాల్య వివాహాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్న సూచన చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు, మరియు వారికి తోడుగా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి సి పి ఓ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు దేశబోయిన నర్సింలు, బాలచందర్, మంజుల, జి సి డి ఓ నర్మద, ఎస్ ఓ నీలిమ, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గణేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో ఆవుదూడ మృతి...



**చట్టం శివ్వంపేట :** పొలంలో మేతకంటూ వెళ్లి ప్రమాదవశాత్తు ఆవు దూడ మృతి చెందిన సంఘటన మండలంలోని సీతారాంతాండ గ్రామపంచాయతీ పరిధిలో కాలేరం తండాలో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భీమ్లా తాండకు చెందిన కాట్రోత్ రమేష్ తనకున్న ఆవుదూడను మేత కోసమని ప్రతి రోజు మాదిరిగానే పక్కనే ఉన్న కాలేరామ్ తాండ పొలాలలోకి తీసుకెళ్లాడు. మేత మేచుకుంటూ వెళ్లిన ఆవు దూడ కాట్రోత్ రాంజీ పొలంలోని 11 కెవి విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కరెంట్ తీగలకు ప్రమాదవశత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితులు విలపిస్తూ తెలిపారు.చనిపోయిన ఆవుదూడ విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. పాడి గేదెలపైనా ఆధారపడి జీవిస్తున్న రమేష్ కుటుంబం ఆవుదూడ మృతితో ఉపాధి కోల్పోయిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని తాండవాసులు విజ్ఞప్తి చేశారు.

## నందిపేట్ మండల కేంద్రంలో పర్యటించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలోని మంగి రాములు మహారాజ్, ఆశ్రమంలో వారి తల్లి స్మారకార్థం మాతృశ్రీ మంగి లక్ష్మమ్మ, నూతన నిత్య అన్న ప్రసాద నిలయానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నదాన నిర్మాణానికి 21 లక్షలు ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో కంటి ఆసుపత్రి నిర్మాణానికి, జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సుమారు ఆరు ఎకరాల భూమి కొరకు అప్పటి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ని మహారాజ్ తో కలిసి ఇవ్వాలని కోరడాన్నీ జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, డిసిసిబి డైరెక్టర్ న్యాలకంటి వాసు, నిజామాబాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ గౌడ్, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవాలి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి








**చట్టం ఆర్మూర్:** ప్రతి ఆదివారం ఒక దేవాలయాన్ని ఎంచుకొని ఆలయంలో స్వచ్ఛ కార్యమాలు నిర్వహిస్తున్న స్వచంద సంస్థ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వార్డు కౌన్సిలర్ డార్లింగ్ రమేష్ అన్నారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం రోజు నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 14 వారాలుగా వివిధ ఆలయాల్లో చేస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో 14 వారాలుగా పట్టణంలోని పలు ఆలయాలో ఈ స్వచ్ఛ కార్యకమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వార్డు కౌన్సిలర్ రమేష్, వార్డు సభ్యులు సహకారంతో ఆలయం ఆవరణలోని చెత్త చెదారం, పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. ఆలయంలో భక్తులు మొక్కులు తీర్చుకొనేందుకు మేకలు, కోళ్ళను కోయడం వల్ల కొద్దిగా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటంతో ఈ ప్రాంతమంతా శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు లక్ష్మి, శంకర్, లావణ్య, రాజన్న, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, గణేష్, ముధుసుధన్, కృషివర్ధన్, టైలర్ రవీంధర్, బాశెట్టి గంగారాం, నరేంధర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఉపాధి హామీలో అవినీతి ఆగడాలు




**జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం!**

**చట్టం, నిర్మల ప్రతినిధి:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం... గ్రామీణ ప్రాంతాల్లోని కోట్లాది మంది పేదలకు పని కల్పించి, వారి బతుకుదెరువును మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఒక గొప్ప పథకం. కానీ, నిర్మల్ జిల్లాలో ఈ పథకం అవినీతిప రులకు కాసులు కురిపించే కల్పవృక్షంగా మారిందనే ఆరో పణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నిబంధనలు గాలికొదిలే సి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, జిల్లా పెద్దల చూసీచూడనట్లు వ్యవహారంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఇది కేవలం అవినీతి కాదు, పేదల కష్టాన్ని, చెమటను దోచుకోవడం!

**సామాజిక తనిఖీలు -**
**కంటితుడుపు తంతుగా మారిన వైనం!**

ఉపాధి హామీ పథకంలో పారదర్శకతను పెంచడానికి, అవినీతిని అరికట్టడానికి సామాజిక తనిఖీలు (ప్రజలచే జరిగే పనుల పరిశీలన) చాలా కీలకమైనవి. ఈ తనిఖీల ద్వారా పనులు సరిగా జరిగాయా, లబ్ధిదారులకు నిధులు చేరాయా, కూలీల సంఖ్య సరైందా వంటి విషయాలను ప్రజల సమక్షంలోనే పరిశీలించి, తప్పులుంటే బయట పెట్టాలి. కానీ నిర్మల్ జిల్లాలో ఇవి కేవలం కంటితుడుపు తంతుగా మారాయి. క్షేత్ర స్థాయిలోని పని సహాయకులు, క్షేత్ర సహాయకులు, పనులను పరిశీలించేవారు అంతా కలిసి ముందుగానే చర్చించుకుని, ఒక పథకం ప్రకారం తనిఖీలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. "దొంగను పట్టుకోవాలంటే దొంగతోపాటే వెళ్లాలి" అన్నట్లు, అవినీతిని బయటపెట్టాలంటే ముందుగా ఎవరికీ చెప్పకుండా, ఆకస్మికంగా తనిఖీలు చేయాలి. కానీ ఇక్కడ జరుగుతున్నదేమిటి? అక్రమాలకు పాల్పడిన వారికి ముందుగానే సమాచారం ఇచ్చి, తమ తప్పులను దాచిపెట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. ముందే సమాచారం ఇస్తే అవినీతిని ఎలా బయటపెట్టగలం? ఈ సామాజిక తనిఖీల పేరిట జరుగుతున్న డ్రామాపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. జిల్లా అధికారులు ఈ నాటకానికి వంత పాడుతున్నారని, తమ చేతులతోనే అవినీతికి ఆజ్యం పోస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిజంగా, జిల్లా అధికారులు తమ బాధ్యతను విస్మరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు.

**జిల్లా వ్యాప్తంగా అక్రమాలు - మౌనం వహిస్తున్న పెద్దలు!**

నిర్మల్ జిల్లాలో ఉపాధి హామీ పథకంలో లెక్కలేనన్ని అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆడిట్ నివేదికలు, స్థానిక వార్తలు స్పష్టం చేస్తున్నాయి. మండలాల వారీగా చాలా విషయాలు బయటపడినా, అధికారులు వాటిని సరిదిద్దడానికి బదులు, సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారు, కప్పిపుచ్చుకుంటున్నారు. ఒకరు పని చేస్తే మరొకరి ఫోటో పెట్టి నిధులు బొక్కడం, పని చేయకుండానే కూలీల పేరుతో వేల రూపాయలు అక్రమంగా కాజేయడం వంటి ఘోరాలు నిత్యకృత్యమయ్యాయి. కొన్ని చోట్ల అసలు పనులే జరగకుండా, కేవలం రికార్డుల్లోనే పనులు జరిగినట్లు చూపించి, నిధులు బొక్కేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ తప్పులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. కింది స్థాయి సిబ్బంది చేసే అవినీతికి జిల్లా స్థాయి అధికారులు మౌనంగా ఉండటం, వారిని ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని ప్రజలు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్లు సైతం "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఇంత జరుగుతున్నా, ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా, కఠిన చర్యలు తీసుకోకుండా చూసీచూడనట్లు వదిలేయడం వెనుక ఉన్న మర్మం ఏమిటని అందరూ ప్రశ్నిస్తున్నారు. నిజంగా, ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**హరితహారం - చెట్లు పోయాయి, నిధులు మాయం!**

ఉపాధి హామీ పథకంలో భాగంగా అమలు చేస్తున్న హరితహారం పథకంలోనూ అవినీతి తిష్టవేసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం అయినప్పటికీ, నిర్మల్ జిల్లాలో దీని అమలు తీరు దారుణంగా ఉంది. ప్రతి సంవత్సరం ఒకే చోట చెట్లు నాటడం, నాటిన చెట్లలో ఒక్కటి కూడా బతకకపోయినా నిధులు మాత్రం కాజేస్తున్నారన్నది పచ్చి నిజం. నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ చివరి ప్రాంతంలో గత ఐదేళ్లుగా జాతీయ రహదారిని ఆనుకొని ఏటా ఐదు వేలకు పైగా చెట్లను నాటుతున్నారని, అయితే ఒక్క చెట్టును కూడా సంరక్షించిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. మొక్కలకు కావాల్సిన నీరు, సంరక్షణ చర్యలు చేపట్టకుండానే, కేవలం మొక్కలు నాటినట్లు చూపించి బిల్లులు చేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి సంవత్సరం అక్కడే నాటడం వెనుక ఉన్న రహస్యం ఏమిటి? గతంలో నాటిన చెట్లు బతకకపోయినా, మళ్ళీ మళ్ళీ అక్కడే ఎందుకు నాటుతున్నారు? దీని వెనుక నిధుల దుర్వినియోగమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. జిల్లా కలెక్టర్ కళ్లముందే జరుగుతున్న ఈ లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగాన్ని చూసీచూడనట్లు వదిలేయడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి, ప్రజల సొమ్మును దోచుకుంటున్న ఈ అక్రమాలపై జిల్లా అధికారులు వెంటనే దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మొత్తంగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, సామాజిక తనిఖీలలోని లోపాలు, జిల్లా అధికారుల నిర్లక్ష్యం ప్రజల నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. ఈ పథకం నిజమైన పేదలకు చేరాలంటే, అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకోవాలి, సామాజిక తనిఖీలను పారదర్శకంగా, పక్షపాతం లేకుండా నిర్వహించాలి. జిల్లా పెద్దలు కళ్లు తెరిచి, తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే ఈ అవినీతి రక్కసి పేదల బతుకులను మరింత ఛిద్రం చేస్తుంది! నిర్మల్ జిల్లాలో జరుగుతున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తారో వేచి చూడాలి.

వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

## నర్ర సాయిలు వారి అనుచరులను వెంటనే రిమాండ్ చేయాలి... దళిత సంఘాల డిమాండ్



**చట్టం న్యూస్ బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రం కామప్ప చౌరస్తా కూడలిలో ఆదివారం దళిత సంఘాల ఆధ్వర్యం లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా మాల మహానాడు సంఘం డివిజన్ అధ్యక్షులు మల్లారి సాయిలు మాట్లాడుతూ బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతికి నర్ర సాయిలు న్యాయం చేయాలని, జ్యోతి వారి కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అదేవిధంగా జ్యోతి పై దాడి చేసిన నర్ర సాయిలు మరియు వారి అనుచరులను వెంటనే రిమాండ్ చేయాలని, అమ్మాయికి ఆమె కొడుకుకు తగిన న్యాయం జరిగేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు బాల సాయిలు, బీర్కూర్ మాల సంఘం నాయకులు కోరిమె రఘు, సంగేమ్ బాబయ్యా, అడ్ల విశాల్, పిడుగు బస్వంత్, మేడే శ్రీకాంత్ మెంటే శంకర్, నల్లజెరు బాలరాజ్, గైని శివ, పిడుగు వినోద్,మేడే ప్రవీణ్, పిడుగు సాయి,నల్లజెరు నవీన్, నల్లజెరు సాయిబాబా, ముద లక్ష్మణ్, పాడిదేపు గోపి, నల్లజెరు శివకుమార్, నల్లజెరు బాలయ్య, నల్లజెరు జ్యోతి, సంగేమ్ శ్రీకాంత్, సంగేమ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



**చట్టం /పరకాల :** ఆదివారం రోజున పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లలిత కన్వెన్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రివర్యులు కేటీఆర్ , పోచంపల్లి ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి చేతుల మీదుగా 15వ వార్డుకు చెందిన శిక్షణ అభ్యర్థులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి ,అడ్వకేట్ దుప్పటి సుజయ్ రణదేవ్ మరియు వార్డు నాయకులు అజీమియా, ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన అలాయ్ బలయ్ కార్యక్రమం



**చట్టం న్యూస్ బాన్సువాడ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతిలో నిర్వహిస్తున్నటువంటి రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలైబలై సభ కోసం బోర్లం గ్రామం నుంచి అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బోర్లం అంబేద్కర్ సంఘం నాయకులు జగ్గా ఆనంద్ ,డి రాజ్ కుమార్ మాల సంఘం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, మాల మహానాడు పోతురాజు సాయిలు, గుజ్జరి గంగారం, మన్నె సురేష్, కుమ్మరి గంగారం, బేగరి సాయిలు, మోచి గంగారం గౌరీ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## లోలం పంచాయతీ సామాజిక తనిఖీలో అక్రమాలు..?



**చట్టం, దిల్వార్పూర్:** నిర్మల్ జిల్లా దిల్వార్పూర్ మండలం లోని లోలం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కింద నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభ తీవ్ర వివాదాలకు దారితీసింది. ప్రజల భాగస్వామ్యం లేకుండానే, కేవలం కొందరు అధికారులు, పంచాయతీ సిబ్బంది సమక్షంలోనే ఈ తనిఖీ ప్రక్రియను పూర్తి చేయడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహణకు కనీసం కొన్ని రోజుల ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలి. కానీ లోలం పంచాయతీలో, తనిఖీ జరిగిన రోజునే సమాచారం ఇవ్వడం వల్ల గ్రామస్తులు సమావేశానికి హాజరు కాలేకపోయారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామసభలో కనీసం ఐదుగురు గ్రామస్తులు కూడా లేకపోవడం సామాజిక తనిఖీ ఉద్దేశాన్ని పూర్తిగా దెబ్బతీసింది. సామాజిక తనిఖీలో గ్రామ పంచాయతీ కార్మికులు ఐదుగురు, తనిఖీ సిబ్బంది ముగ్గురు, ఒక ఫీల్డ్ అసిస్టెంట్ మరియు పంచాయతీ కార్యదర్శి మాత్రమే పాల్గొన్నారు. గ్రామస్తులు లేకపోయినా సమావేశాన్ని కొనసాగించడం విమర్శలకు తావిచ్చింది. పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఉద్దేశించిన సామాజిక తనిఖీని కేవలం లాంఛనంగా పూర్తి చేశారని ప్రజలు మండిపడుతున్నారు.

**పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు**

పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమే లోలంలో అవినీతి పెరగడానికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. "రాజకీయ అండ ఉంది, ఎవరు అన్న పట్టించుకోకుండా నేను అన్నది నడుస్తుంది" అంటూ కార్యదర్శి వ్యవహరించడం ఆయన బాధ్యతారాహిత్యాన్ని, అధికార దుర్వినియోగాన్ని సూచిస్తోందని విమర్శిస్తున్నారు. ప్రజలు లేనప్పుడు గ్రామసభను వాయిదా వేయకపోవడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తులు వస్తే ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాలను బయట పెడతారనే భయంతోనే కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ కలిసి ప్రజలు లేకుండానే తనిఖీని ముగించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో ఇప్పటికే అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో, లోలం పంచాయతీలో జరిగిన ఈ సంఘటన ప్రజల్లో మరింత అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ధర్పల్లిలో బోరు బావుల వద్ద కేబుల్ వైర్ల చోరీ



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని శివారు ప్రాంతంలో గల వాగుల ఎల్లమ్మ ఆలయ సమీపంలోని పొలాల్లో గల 20 బోరుబావుల వద్ద నుండి దొంగలు కేబుల్ వైర్లు చోరీ చేసినట్లు రైతులు ఆదివారం తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఇలాంటి చోరీలు జరిగాయి.

## గుండేగాం గ్రామ సమస్యలు తీర్చండి



**చట్టం, భైంసా:** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పటేల్ ను ఆదివారం బైంసా మండలం గుండెగామ గ్రామ ప్రజలు గుండెగామ గ్రామ పరిధిలోని పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకు గురవుతున్న గుండెగాం గ్రామ ప్రజలకు నష్టపరిహారంతో పాటు కేటాయించిన స్థలాలలో శాశ్వత గృహ నిర్మాణం కొరకు నేరుగా బైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ మిల్ తమ స్వగృహంలో బోస్లే నారాయణరావు పటేల్ ను కలిసి తమ సమస్యను వెల్లుబుచ్చుకున్నారు. వారికి సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి మీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండెగామ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

## ఇంటింటికి మొక్కల పంపిణీ



**చట్టం / పరకాల :** పరకాల పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం లో భాగంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మొక్కలతోనే జీవులకు ప్రాణవాయువు అందుతుందని, దీంతో మానవ జీవన మనుగడ సాధ్యమవుతుందని అన్నారు ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతో పాటు సంరక్షించాలని పేర్కొన్నారు.

## గోదావరిఖని బస్టాండ్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం



**చట్టం రామగుండం :** గోదావరిఖని మినీ ఫంక్షన్ హాల్ లో బస్టాండ్ ఆటో యూనియన్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఎలక్షన్లలో రామగుండం కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కె చోటు అధికార ప్రతినిధి మాదాసు మనోహర్ ఆధ్వర్యంలో ఈ ఎలక్షన్లు నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులను అభినందించి శాలువాగప్పి సన్మానం చేయడం జరిగింది.

## లాభాలపై పట్టింపేది సప్పుడు చేయని గెలిచిన సంఘాలు





**చట్టం రామగుండం :** తెలంగాణకే కొంగు బంగారంగా నిలుస్తూ రాష్ట్రం మొత్తానికి వెలుగులు చిమ్మడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలోనూ పాల్పంచుకుంటున్న సింగరేణిలో గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలను ఇప్పటికీ తెలియజేయకపోవడంతో పలువురు కార్మికులు అసంతృప్తితో ఉన్నారు. దీనికి తగినట్లుగానే గెలిచిన సంఘాలు లాభాలపై సరిసప్పుడు లేకుండా కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితం అవుతుండడంతో ఎన్నికల్లో గెలిస్తే యాజమాన్యాన్ని ప్రశ్నించాలని గుసగుసలాడుతున్నారని. ప్రతి సంవత్సరం యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను తెలియజేసిన అనంతరం ముఖ్యమంత్రి సహకారంతో వాటా నిర్ణయించిన అనంతరం కార్మికులకు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. ఇప్పటికీ యాజమాన్యం లాభాలు ఎందుకు ప్రకటించడం లేదని కార్మికులు పలు విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మార్పు కోసం అంటూ వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న సింగరేణిలో ఎలాంటి మార్పు రాలేదని పలువురు కార్మికులు అనుకుంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఆర్థికంగా నష్టం చేసిందని కార్మిక సమస్యలు వారి అనుబంధ యూనియన్ పట్టించుకోవడం లేదని ప్రభుత్వాన్ని యూనియన్ను పక్కకు పెట్టిన కోల్ బెల్ట్ ప్రాంతంలో కార్మికులు మార్పు కోసం అనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ఇప్పటివరకు సంస్థ లాభాలు ప్రకటించకపోవడంతో ఎలాంటి మార్పు రాలేదని పైగా రాజకీయ జోక్యం ఎక్కువైందని పలువురు కార్మికులు బహిరంగంగానే అనుకుంటున్నారు. దీనికి గెలిచిన సంఘాలు కూడా గతంలో కంటే ఎక్కువగానే రాజకీయ నాయకులను కలుస్తూ వారి సమస్యలు విన్నవించుకుంటూ పోవడం కూడా ఈ కార్మికుల వాదనలకు బలం చేకూరుస్తుంది. లాభాలు ఎక్కువ వస్తే మా వల్లనే వచ్చిందని చెప్పుకునే నాయకులు ఇప్పటివరకు సడిసప్పుడు చేయకుండా ఉండడం ఏమిటని అంటున్నారు.

## రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన ఎల్లారెడ్డి బంజారా సంఘం నాయకులు



**చట్టం ,ఎల్లారెడ్డి:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆదివారం ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు కోలా రాములుతో పాటు కమిటీ సభ్యులు బయలుదేరారు. ఈ సందర్బంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావట్ రాములు నాయక్ ను ఎల్లారెడ్డి బంజారా సంఘం నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలలతో సన్మానించారు. బంజారా జాతి అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతి భావాలను పెంపొందించి ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్ నాయక్, నాయకులు మున్య నాయక్, బంజారా యూత్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుని సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి



**చట్టం, బైంసా :** బుద్ధుని సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని బౌద్ధ సామినేర్లు బౌద్ధ ఉపాధిక పసకులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని నరసింహ టేక్డి గుద్ధ విహార్ లో ఆషాడ మాస వర్ష వాస్ కార్యక్రమాన్ని చేపట్టగా బుద్ధ గ్రహాలు ముందుగా బుద్ధి మూర్తి వద్ద పంచశీల శ్రీశైలం వందన తీసుకొని అందరూ సామూహికంగా బౌద్ధ వందన తీసుకున్నారు అనంతరం కొందరు బౌద్ధ ఉపవాసక ఉపాశికులకు ప్రశంస పాత్రలను అందజేశారు అనంతరం కొందరు బిఎస్ఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెడు మార్గాన్ని విడనాడి మంచి మార్గాన్ని ఎంచుకొని బౌద్ధ ధర్మం యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ ధర్మాన్ని కాపాడే బాధ్యతగా తమ వంతు తీసుకొని ఈ వర్ష వాసు మాసంలో మండల గ్రామాలలో బౌద్ధ విహార్లలో వెళ్లి వందనం చేసుకుంటే శాంతికి ప్రతిక బుద్ధుని సన్మార్గం లో పయనిస్తే అందరూ సుఖమయ జీవితం గడుపుతారని ప్రతి ఒక్కరు దానంతో పాటు జ్ఞానం కలుగుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నియోజకవర్గ స్థాయి నుండి బౌద్ధ ఉపసకులు ఉపాసికులు దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**చట్టం, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కమలాపూర్ తాసిల్దార్ కార్యాలయం CHC హాస్పటల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి భూభారతి అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి రైతులకు పాసు పుస్తకాలు అందించాలని రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని సత్వరం చేపట్టాలని ఆదేశించారు. CHC హాస్పటల్ కమలాపూర్ లో చేపడుతున్న వైద్య సేవలు రోగుల స్థితిగతులను వార్డు లలో తిరిగి పర్యవేక్షించారు. CHC సెంటర్లో వైద్య సేవలు



ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను తనిఖీ చేసి రోగులకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2017 –2025 పే స్కేలు వెంటనే విడుదల చేయాలి



**చట్టం / పరకాల :** పరకాల టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘంఆదివారం రోజు పరకాల గౌడ సంఘం ఆవరణలో అత్యవసర సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, రీజనల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ ,20172025 పే స్కేలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యానికి కోరారు. శివరాత్రి దుర్గయ్య మాట్లాడుతూ పరకాల డిపో గేటు వద్ద మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. బీసీ ఉద్యోగులందరూ తమ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ విధి నిర్వహణలో భాగంగా ప్రయాణంలో ప్రయాణికుడి ప్రాణాలు కాపాడి సేవ చేసిన కండక్టర్ టి శోభ,ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ కే ప్రభాకర్, సెక్రటరీ అల్లి భీమన్న, దేవేందర్, ఎం స్వప్న, పి రాధిక, పలువురు పాల్గొన్నారు.

## తప్పిపోయిన కుమారి దుర్గ భవాని



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ కేంద్రంలో కుమారి దుర్గా భవాని అనే యువతి తప్పిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే దుర్గా భవానీ తేదీ 25/7/2025 నాడు ఆరు గంటలకు ఫోన్ ఇంట్లోనే పెట్టి బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళింది. చుట్టుపక్కల ఇరుగుపొరుగు వారి దగ్గర అంతట వాకబు చేశారు, కానీ ఎక్కడ దొరకకపోయేసరికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

## అన్నవరం సత్యదేవుడి దర్శనానికి ఖని నుండి బయలుదేరిన యాత్రికులు



**చట్టం రామగుండం :** గోదావరిఖని ఆర్టీసీ డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నవరం, సింహాచలం, భీమేశ్వరం, విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి ఆదివారం సాయంత్రం మూడున్నర గంటలకు ప్రత్యేక లగ్జరీ బస్సు ద్వారా యాత్రికులు భక్తులు బయలుదేరారు. డిపో మేనేజర్ నాగభూషణం జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ బస్సు భక్తులు యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక రౌండ్ ట్రిప్ బస్సు సౌకర్యం కల్పించాలని, ఇప్పటికే నాలుగు ప్రత్యేక బస్సులు ద్వారా అరుణాచలం, బీదర్ తదితర ఏరియాలలో గల ప్రత్యేక ఆలయాలలో దర్శనాలకు భక్తులు తరలి వెళ్లారని శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మొదటి సోమవారం అన్నవరంలో ప్రత్యేక పూజలు, దర్శనార్థం నేడు 3500 రూపాయలతో ప్రత్యేక రౌండ్ ట్రిప్ యాత్ర బస్సు ప్రారంభించామని భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రత్యేక దర్శన స్థలాలు యాత్రా స్థలాలకు బస్సులు ఏర్పాటు చేస్తామని ప్రజలు భక్తులు యాత్రికులు యాత్ర ల వివరాలకు 7013504982 నంబర్ లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ గీతాకృష్ణ, సూపరింటెండెంట్ అమృత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం శాఖా కార్యదర్శులకు జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు




**చట్టం రామగుండం :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శాఖల కార్యదర్శులకు రెండు రోజులపాటు రాజకీయ శిక్షణా తరగతులు గోదావరిఖనిలోని శ్రామిక భవన్లో 2025 జులై 27,28 తేదీలలో జరిగాయి. జరిగిన క్లాసులలో "సిపిఎం పార్టీ కార్యక్రమం" ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యాలరావు "భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్ర" సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై యాకయ్య లు బోధించారు. రేపు జరిగే క్లాసులో "సిపిఎం పార్టీ నిర్మాణం, పార్టీ 24 వ మహాసభ నిర్దేశం కార్యాచరణ" వర్క్ షాప్ లో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్ వీరయ్య పాల్గొని శాఖలకు దిశానిర్దేశం చేస్తారు. ఈ క్లాసులకి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం బిక్షపతి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. క్లాసుల ప్రారంభానికి ముందు ప్రారంభ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఏ మహేశ్వరి, వేల్పుల కుమార్ స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, బి.గణేష్, ఏం.సారయ్య లతోపాటు నెర్వెట్ల నర్సయ్య, భాగ్యలక్ష్మి, జి లక్ష్మారెడ్డి, టీ మల్లేష్, వెంకట స్వామి, మరియు 50 మంది పార్టీ శాఖ కార్యదర్శు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



**చట్టం /పరకాల:** ఆదివారం పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లలిత కన్వెన్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రివర్యులు కేటీఆర్ , పోచంపల్లి ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి చేతుల మీదుగా 12వ వార్డుకు చెందిన శిక్షణ అభ్యర్థులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com